క్లుప్తంగా

బెల్టు షాప్‌లను నియంత్రించాలి



సిరికొండ: గ్రామాల్లో యథేచ్ఛగా కొనసాగుతున్న మద్యం బెల్టు దుకాణాలను నియంత్రించాలని సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా నాయకులు కోరారు. ఈమేరకు వారు బుధవారం తహసీల్దార్ రవీందర్‌రావుకు వినతిపత్రం అందజేశారు. మద్యం దుకాణదారులు నాసిరకం, నకిలీ మద్యం సరఫరా చేస్తు ప్రజల ఆరోగ్యాలతో చెలగాటం ఆడుతున్నారని వాపోయారు. నాయకులు రమేష్, దామోదర్, సాయారెడ్డి, అనీస్, రమేష్, కిషోర్, గంగాదాసు, సాయిలు, నాగన్న, గంగాధర్ పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక



డిచ్‌పల్లి: మండలంలోని ఘన్‌పూర్‌లోగల వందేమాతరం హైస్కూల్‌లో బుధవారం ఉమ్మడి డిచ్‌పల్లి (డిచ్‌పల్లి, ఇందల్వాయి) మండల పరిదిలోని ప్రయివేట్ స్కూల్స్ యాజమాన్యాల సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా టీఎం విక్రాంత్ (వందేమాతరం హైస్కూల్), ప్రధాన కార్యదర్శిగా తేలు గంగాధర్ (జ్ఞానవాగ్దేవి స్కూల్), కోశాధికారిగా ఆమేటి సాయిలు (వివేకానందస్కూల్), ముఖ్య సలహాదారుగా జీకే గంగారెడ్డి (జీనియస్ హైస్కూల్), సభ్యులుగా ఎండీ నబి (వాణి హైస్కూల్), కోదండరామయ్య (విజ్ఞాన్ స్కూల్), ఆమేటి అరవింద్ (శ్రీ వాగ్దేవి స్కూల్), గంగారాం (సాయి బ్లెస్సింగ్ స్కూల్), ఎండీ జుబేర్ (రైన్‌సైన్ స్కూల్), లీనా (విశ్వశాంతి స్కూల్), వెంకటరమణ (చందమామ స్కూల్), సోమనాథ్ (నేషనల్ స్కూల్), వినోద్ (భారతి విద్యానికేతన్), జోసెఫ్ (సెయింట్ జోసెఫ్ స్కూల్) ఎన్నికయ్యారు.

వీడీఏ అమలు చేయాలి

ఖలీల్‌వాడి: బీడీ కార్మికులకు పెరిగిన కరువు భత్యం (వీడీఏ) వెంటనే అమలు చేయాలని తెలంగాణ బహుజన బీడీ కార్మిక సంఘం, బీఎల్‌టీయూ రాష్ట్ర కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు బుధవారం నగరంలోని బీడీ యాజమాన్య సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మేంద్రగాంధీకి వినతిపత్రం అందజేశారు. బీడీ కార్మిక సంఘ నాయకులు సిద్దిరాములు, సయ్యద్, యదయ్య, విశ్వనాథం, లక్ష్మి, విజయలక్ష్మి, పుష్ప పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం



నిజామాబాద్ రూరల్: నగరంలోని కంఠేశ్వర్ బైపాస్‌లోగల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బుధవారం సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి, ఎమ్మెల్సీ మహేష్‌కుమార్ చిత్రపటాలకు కాంగ్రెస్ నాయకులు క్షీరాభిషేకం నిర్వహించారు. ఈసందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో బీసీ కుల గణన చేపట్టడంపై హర్షం వ్యక్తం చేశారు. సామాజిక న్యాయం పాటిస్తూ రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే భూపతిరెడ్డి అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్నారన్నారు. నాయకులు కుమార్‌రెడ్డి, నర్సారెడ్డి, రమేష్, ఉషన్న, జనార్ధన్, మోహన్, శ్రీనివాస్, లింగం, చిరంజీవి, ప్రవీణ్‌కుమార్, నారాయణ, సురేష్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో కార్పొరేటర్ల చేరిక

ఖలీల్‌వాడి: నగరంలోని ఇద్దరు బీఆర్‌ఎస్ కార్పొరేటర్లు బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో కార్పొరేటర్లు ఖుద్దూస్, చరణ్‌కు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీ కాంగ్రెస్ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. నాయకులు కేశవేణు, తాహెర్‌బిన్ హందాన్, గడుగు గంగాధర్ పాల్గొన్నారు.

'కొనుగోళ్ల'పై విచారణ జరపాలి



నిజామాబాద్‌నాగారం: రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ శాఖలో రూ.వేల కోట్ల అవినీతి జరిగినట్లు సామాజిక మాధ్యమాల్లో కథనాలు వస్తున్న నేపథ్యంలో నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో జరిగిన వాహనాలు, పనిముట్ల కొనుగోళ్లపై విచారణ జరిపించాలని బీఎల్‌పీ(బహుజన లెఫ్ట్ పార్టీ) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దండి వెంకట్ డిమాండ్ చేశారు. నగరంలోని బీఎల్‌పీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మున్సిపల్ కార్పొరేషన్‌లో జరిగిన అక్రమాలపై కమిషనర్, కలెక్టర్ దృష్టిసారించి విచారణ జరిపి సంబంధిత బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పార్టీ ప్రతినిధులు సబ్బని లత, మధు, అజయ్, రాజు, గీతాంజలి, దండు జ్యోతి పాల్గొన్నారు.

సమస్యలు తీరేనా?

నగరంలోని డివిజన్లతోపాటు, కార్పొరేషన్ పరిధిలోని విలీన గ్రామాల్లో అనేక సమస్యలు నెలకొన్నాయి. దీంతో ప్రజలు నిత్యం ఇబ్బందులు పడుతున్నారు. నగర కార్పొరేషన్ బడ్జెట్‌ను గురువారం ప్రవేశపెట్టనున్న సందర్భంగా సమస్యలపై చర్చ జరుగుతుందా?, పరిష్కారాలు లభిస్తాయా? అని నగర వాసులు ఎదురు చూస్తున్నారు.



నగరంలోని దుబ్బ ప్రాంతంలో అధ్వానంగా ఉన్న రోడ్డు

- నగరంలో అధ్వానంగా డ్రెయినేజీలు, రహదారులు
- విలీన గ్రామాల్లో అభివృద్ధి శూన్యం
- నేటి మున్సిపల్ బడ్జెట్ సమావేశంపై నగరవాసుల ఆశలు

మున్సిపల్ రిపోర్ట్

నిజామాబాద్‌నాగారం: నగరంలో అభివృద్ధి పనులు అంతంతే కొనసాగడంతో ప్రజలకు తిప్పలు తప్పడం లేదు. నగర మున్సిపల్ కార్పొరేషన్‌కు నిధులు వచ్చినా, ఇప్పటికీ మురుగుకాలువలు, రోడ్లు అధ్వానంగానే ఉన్నాయి. అలాగే ప్రభుత్వ స్థలాలు, కబ్జాకు గురవుతున్నాయి. కార్పొరేషన్‌కు రావాల్సిన ఆదాయం సరిగా రావడం లేదు. దీంతో నగరం అభివృద్ధికి నోచుకోవడం లేదు.

ఆ ఆదాయం ప్రభుత్వానికే..

రిజిస్ట్రేషన్‌శాఖలో జరిగే ప్రతి డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్ నుంచి స్టాంపు డ్యూటీ ద్వారా మున్సిపాలిటీకి ఆదాయంరావాలి. అంటే 100శాతంలో 60శాతం మున్సిపాలిటీకి, మిగతా 40శాతం ప్రభుత్వానికి వెళ్లాలి. కానీ మున్సిపాలిటీకి ఒక్క రూపాయి రావడం లేదు. గత నాలుగేళ్లుగా ప్రతి ఏడాది రూ. 16కోట్ల వరకు వస్తుందని అనుకున్నా ఒక్క రూపాయి రావడం లేదు. ఈ ఏడాది రూ. 6కోట్లు అంచనగా పెట్టుకున్నారు. దీంతోపాటు టీఎస్ బీపాస్ ద్వారా కూడా మున్సిపాలిటీకి ఆదాయం రావడం లేదు. ఈ ఆదాయం అంతా ప్రభుత్వానికి వెళ్తోంది. నగర అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అరకొరగా కొన్ని నిధులు ఇస్తోంది. కనీసం నేటి బడ్జెట్ సమావేశంలోనైనా అధికారులు, ప్రజాప్రతినిధులు సమస్యలపై చర్చించి, అభివృద్ధి పనులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

సమస్యలు ఇవీ..

- ఏళ్లు గడుస్తున్నా నగరంలో అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ సమస్య అలాగే ఉంది. అధికారులు పనులు పూర్తిచేశామని చెబుతున్నా. మురుగునీరు మాత్రం డ్రెయినేజీల ద్వారానే ప్రవహిస్తుంది.
- వర్షాలు పడినపుడు డ్రెయినేజీలు నిండి రోడ్లపై నీరు ప్రవహిస్తోంది.
- పలు డివిజన్లలో మురుగుకాల్వల నిర్మాణం అంతంత మాత్రంగానే ఉంది.
- గత ప్రభుత్వం ప్రతి డివిజన్‌కు రూ. 1కోటి చొప్పున నిధులు మంజూరు చేసింది. వీటితో డ్రెయినేజీలు, రోడ్ల నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. అయితే పనులు నాణ్యత ప్రమాణాలు పాటించకుండానే చేశారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.
- నగరంలోని ప్రభుత్వ స్థలాలు, పార్కులు, స్మశానవాటికలు, కాలువలు కబ్జాకు గురవుతునే ఉన్నాయి.
- నగర కార్పొరేషన్‌కు స్టాంపు డ్యూటీ ద్వారా ఆదాయం రావాల్సి ఉండగా నాలుగేళ్లుగా ఒక్క రూపాయి రావడం లేదు. అలాగే టీఎస్ బీపాస్ నుంచి కూడా ఆదాయం రావాల్సి ఉండగా, దీని పరిస్థితి కూడా అలాగే ఉంది.



కబ్జాకు గురవుతున్న పులాంగ్ వాగు

విలీన గ్రామాలు అధ్వానం..

మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 60 డివిజన్లు ఉన్నాయి. వీటి పరిధిలో సుమారుగా 90వేల నివాసాలు, 4లక్షల జనాభా ఉంది. అలాగే నగరం చుట్టుపక్కల గ్రామాలైన గూపన్‌పల్లి, ముబారక్‌నగర్, మానిక్‌భండార్, బోర్గాం (కే), ఖానాపూర్, కాలూర్, బోర్గాం (పి), మాధవనగర్, పాంగ్రా, సారంగపూర్, మల్లారం తదితర గ్రామాలు నగరంలో విలీనమైయ్యాయి. ఈ గ్రామాల నుంచి ఏడాదికి రూ. 30లక్షల వరకు ఆస్తి పన్ను వస్తుంది. కానీ విలీన గ్రామాల్లో అభివృద్ధి పనుల ఊసే లేదు. నగరంలో 2008లో అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ నిర్మాణం ప్రారంభించారు. కానీ నేటికీ పనులు కొనసాగుతూనే ఉన్నాయి. ఇప్పటికే నగరంలో 395 కిలోమీటర్ల పైపులైన్ వేయగా రూ. 325కోట్లు ఖర్చు అయ్యాయి. కానీ ఇప్పటికీ ఇంటింటికి కనెక్షన్ ఇవ్వలేదు.

హిందువులంతా మోదీని బలపర్చాలి

- ఎంపీ అర్వింద్ ధర్మపురి
- బీజేపీలో పలువురి చేరిక



నాయకులను బీజేపీలోకి ఆహ్వానిస్తున్న ఎంపీ

సుభాష్‌నగర్: ప్రపంచదేశాలు ప్రధాని మోదీ వైపు చూస్తున్నాయని, హిందువులంతా ఆయనను బలపర్చాలని ఎంపీ అర్వింద్ ధర్మపురి పిలుపునిచ్చారు. నగరంలోని 6వ డివిజన్ భవానీనగర్ అధ్యక్షుడు లక్కం భూమేష్, పలువురు యువకులు బుధవారం అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ, ఎంపీ అర్వింద్ సమక్షంలో బీజేపీలో చేరారు. ఈసందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పాలనలో హిందువులపై దౌర్జన్యాలు ఎక్కువయ్యాయని ఆరోపించారు. శివాజీ లాంటి నరేంద్ర మోదీ, ఔరంగజేబు లాంటి రాహుల్‌గాంధీ మధ్య వచ్చే పార్లమెంట్ ఎన్నికలు ఉంటాయన్నారు. ఎమ్మెల్యే ధన్‌పాల్ మాట్లాడుతూ.. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ 370 సీట్లు సాధించి మూడోసారి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. కార్పొరేటర్లు నాయకులు నాగోళ్ల లక్ష్మీనారాయణ, మల్లేష్ యాదవ్, సుక్క మధు, ఎర్రం సుధీర్, ఆకుల శ్రీనివాస్, వీరేందర్, బుస్సాపూర్ శంకర్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి చేయూత..

ఎల్లమ్మగుట్ట పార్టీ కార్యకర్త తంగెలపల్లి హరీష్, డిచ్‌పల్లి మండలంలోని అమృతాపూర్ బీజేపీ కార్యకర్త తాళ్ల మురళీమోహన్ ఇటీవల మృతిచెందాడు. దీంతో బూత్‌స్థాయి సభ్యుల సంక్షేమ నిధి నుంచి రూ.లక్ష చొప్పున చెక్కును బాధిత కుటుంబాలకు అర్వింద్ అందజేశారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి, రవి, మహిపాల్, వినేష్, సందీప్, సాయిబాబా, అనిల్, విజయ్, పాల్గొన్నారు.

ఘనంగా మాతృభాషా దినోత్సవం





ధర్పల్లి కేజీబీవీలో నృత్యం చేస్తున్న విద్యార్థినులు.. గుండారం జెడ్పీహెచ్‌ఎస్‌లో విద్యార్థుల వేషధారణ



తల్లిదండ్రులకు పాదపూజ చేస్తున్న విద్యార్థులు

ధర్పల్లి/నిజామాబాద్ నాగారం/నిజామాబాద్ రూరల్: నిజామాబాద్ రూరల్, అర్బన్ నియోజకవర్గాల్లోని పలు ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లో బుధవారం అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. నగరంలోని ఇతిహాస సంకలన సమితి కార్యాలయంలో, ధర్పల్లి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో తెలుగు తల్లి చిత్రపటానికి పూలమాలవేసి, జ్యోతి ప్రజ్వలన చేశారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. గుండారం జెడ్పీహెచ్‌ఎస్‌లో విద్యార్థులకు వివిధ రకాల పోటీలు, మాతృభాష వేషధారణ పోటీలు నిర్వహించారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. వినాయక్ నగర్‌లోని శ్రీ చైతన్య టెక్నో పాఠశాలలో విద్యార్థులు వారి తల్లిదండ్రులకు పాదపూజ చేశారు.

సమాచారం..

23న ఇందూరు తిరుమలలో దివ్యౌషధం వితరణ

మోపాల్(నిజామాబాద్‌రూరల్): మండలంలోని నర్సింగ్‌పల్లి ఇందూరు తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి క్షేత్రంలో 23న మాఘ పౌర్ణమి సందర్భంగా సంతాన ప్రాప్తి కోసం దివ్యౌషధాన్ని వితరణ చేయనున్నట్లు ఆలయ ప్రధాన సేవకులు నర్సింహదాసు ఒక ప్రకటనలో తెలిపారు. దివ్యౌషధాన్ని స్వీకరించేందుకు జంటగా రావాలని సూచించారు. మధ్యాహ్నం ఆలయ ప్రాంగణంలో టోకెట్లు ఇస్తామని, సాయంత్రం పూజలు, రాత్రి 10 గంటలకు దివ్యౌషధం వితరణ నిర్వహిస్తామన్నారు.

29న టీయూపీపీఏ ఎన్నికలు

నిజామాబాద్ సిటీ: తెలంగాణ యునైటెడ్ పాస్టర్స్ అసోసియేషన్(టీయుపీఏ) జిల్లా కమిటీ ఎన్నికలు ఈ నెల 29న నిర్వహించనున్నట్లు ఎన్నికల కమిటీ కమిషనర్ బిషప్ ఎం జాన్సన్ ఒక ప్రకటనలో తెలిపారు. నిజామాబాద్ అర్బన్‌లో ఉన్న పాస్టర్స్, జిల్లాలోని మండలాల్లో ఉన్న పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు, కార్యదర్శులు తమ ఓటుహక్కును వినియోగించుకుని నూతన జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకోవాలని అన్నారు.

ఐహెచ్‌ఎల్ నమోదును వేగవంతం చేయాలి



నిజామాబాద్ రూరల్: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఐహెచ్‌ఎల్(వ్యక్తిగత మరుగుదొడ్లు) నిర్మించుకున్న వారి వివరాల నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని రూరల్ ఎంపీడీవో మల్లేష్ గ్రామ ప్రత్యేకాధికారులకు సూచించారు. మండలంలోని మల్లారం గ్రామాన్ని బుధవారం ఆయన సందర్శించారు. నర్సరీని పరిశీలించి వర్షాకాలంలోపు 10వేల మొక్కలు లక్ష్యం మేర పెంపకం చేపట్టాలని సూచించారు. నర్సరీలో షేడ్‌నెట్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఇంటి పన్ను వసూళ్ల కోసం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. గ్రామాల్లో 100శాతం పన్నులు వసూలు అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు.

నేటి చిత్రం..



కంఠేశ్వర్‌లో ఫుట్‌పాత్‌ను ఆక్రమించి ఏర్పాటు చేసిన పండ్ల దుకాణాలు

ఫుట్‌పాత్‌పై నడిచేదెలా?

నగరంలోని కంఠేశ్వర్ ప్రాంతంలో ఫుట్‌పాత్‌ను దాదాపుగా రోడ్డును అక్రమిస్తూ పలువురు వ్యాపారులు పండ్ల దుకాణాలను ఏర్పాటు చేసుకొని విక్రయిస్తున్నారు. దీంతో నిత్యం రద్దీగా ఉండే ఈ రోడ్డుపై పక్కన ఫుట్‌పాత్‌పై వెళ్లే పాదచారులు ఇబ్బందులు పడుతున్నారు. స్థానిక అధికారులు స్పందించి ఫుట్‌పాత్‌పై ఏర్పాటు చేసిన దుకాణాలను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

– సాక్షి స్టాఫ్ ఫొటోగ్రాఫర్, నిజామాబాద్

ఆధ్యాత్మికం

వైభవంగా శ్రీవారి ఉత్సవాలు



సిరికొండ: మండలంలోని తూంపల్లి సమీపంలో గల ఎదురుకొండ లక్ష్మీ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా బుధవారం స్వామివార్ల కల్యాణం, రథోత్సవం వైభవంగా జరిపారు. నిర్వాహకులు భక్తులకు అన్నసత్రం ఏర్పాటు చేశారు.

పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠాపన



నిజామాబాద్ రూరల్: మండలంలోని జలాల్పూర్ గ్రామంలో పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు బుధవారం ముగిశాయి. ముదిరాజ్ సంఘం, అర్చకులు సురేష్ జోషి, సతీష్ జోషి, ఆధ్వర్యంలో మూడురోజులు ఉత్సవాలు నిర్వహించారు. ఈసందర్భంగా మహిళలు కుంకుమార్చన నిర్వహించి, మొక్కులు తీర్చుకున్నారు.

ఘనంగా దుర్గమ్మ ఆలయ వార్షికోత్సవం



ఇందల్వాయి: మండలంలోని ఎత్తుతండాలో దుర్గాభవాని ఆలయ వార్షికోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా గిరిజనులు ఆలయ వద్ద ధ్వజస్తంభం ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు అన్నదానం, భజన కార్యక్రమాలు నిర్వహించారు.

27నుంచి మహా కుంభాభిషేక మహోత్సవం

నిజామాబాద్ సిటీ: నగరంలోని వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయం(కిషన్‌గంజ్)లో ఈ నెల 27నుంచి 29వరకు మహా కుంభాభిషేక మహోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ అధ్యక్షుడు పెండ్యాల శ్రీనివాస్‌గుప్తా ఒక ప్రకటనలో తెలిపారు. కంచి పీఠాధిపతి శంకర విజయేంద్రసరస్వతి స్వామి మంగళాశాసనముతో పూజలు జరుగుతాయన్నారు.

లక్ష్మీనృసింహ స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం



జక్రాన్‌పల్లి: మండలంలోని కొలిప్యాక్‌లో గల ఆనందగిరి లక్ష్మీనృసింహ స్వామి బ్రహ్మోత్సవాలు బుధవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. గ్రామాభివృద్ధి కమిటీ, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. ఈసందర్భంగా అర్చకులు ఆలయంలో పూజలు, హోమాలు నిర్వహించారు.

ముగిసిన గీతాభవన్ రజతోత్సవం



నిజామాబాద్ సిటీ: నగరంలోని శివాజీనగర్ శ్రీ కృష్ణ గీతాభవన రజోత్సవ వేడుకలు బుధవారం ముగిశాయి. ఈసందర్భంగా ఆలయంలో యజ్ఞం నిర్వహించారు. అన్నదానం నిర్వహించారు. శ్రీకృష్ణనంద స్వామి, భక్తులకు ప్రవచనాలు చేశారు. అనంతరం స్వామివారిని భక్తులు సన్మానించారు.

రాజన్న సేవలో రూరల్ ఎమ్మెల్యే



వేములవాడ: నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి కుటుంబ సభ్యులతో కలసి బుధవారం వేములవాడ రాజన్నను దర్శించుకున్నారు. ఆలయ అధికారులు వారికి ప్రత్యేక దర్శనం కల్పించి, స్వామివారి ప్రసాదాలు అందించారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	64,350	వెండి (కిలో)	75,500
22 క్యారెట్స్	59,338	– నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు

చికెన్	ధరలు	డ్రెస్డ్	180
	(కిలోకు)	లైవ్	160
స్కిన్‌లెస్	220	మటన్	800

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	16	30	గాజరుగడ్డ	45	60
బెండకాయ	65	80	పచ్చిమిర్చి	40	70
బీరకాయ	60	80	దోసకాయ	25	50
దొండకాయ	30	50	ఆలుగడ్డ	20	40
బీర్నీసుకాయ	30	60	గోబిగడ్డ	30	50
కాకరకాయ	50	70	గోబిపువ్వు	50	70
వంకాయ	45	65	బీట్‌రూట్	25	50
పాలకూర	20	40	కరివేపాకు	50	70
మెంతికూర	20	40	చామగడ్డ	60	80
కొత్తిమీర	25	50	గోరుచిక్కుడు	60	80
పుదీనా	35	60	చిక్కుడుకాయ	35	60
క్యాప్సికం	50	80			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	ఊరు పేరు భైరవకోన (తెలుగు) - 7.35, 10.30
స్క్రీన్-2	ఈగల్ (తెలుగు) - 10.50, 10.30 ఊరుపేరు భైరవ కోన (తెలుగు) - 1.40, హనుమాన్ (తెలుగు) 7.30, 10.35
స్క్రీన్-3	ఈగల్ (తెలుగు) - 1.30, 4.30,7.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	మేడమ్ వెబ్ (ఇంగ్లిష్) - 12.20, తేరి బాతోమే (హిందీ) 3.00, ఓయ్-6.10 ఊరు పేరు భైరవకోన (తెలుగు)-9.40
స్క్రీన్-2	ఈగల్ - 12.00, 10.00 హనుమాన్ (హిందీ) 3.20, 6.40
స్క్రీన్-3	రాజధాని ఫైల్స్ (తెలుగు) - 1.00 మేడమ్ వెబ్ (ఇంగ్లిష్) - 4.20, 10.05
స్క్రీన్ -4	ప్రవీణ్ ఐపీఎస్ (తెలుగు) - 12.40, ఊరు పేరు భైరవకోన 4.20, మేడమ్ వెబ్ (ఇంగ్లిష్) 7.20 తేరి బాతోమే (హిందీ) , 10.00
దేవి	హనుమాన్ (తెలుగు)
నటరాజ్	అంబాజీపేట మ్యారేజి బ్యాండ్(తెలుగు)
లలితామహల్	ఈగల్ (తెలుగు)
విజయ్	లాల్‌సలామ్(తెలుగు) 11.15, 6.15 యాత్ర-2 (తెలుగు) 2.15, 9.15

సంక్షిప్తం

పశువులకు థైలేరియా టీకాలు

సిరికొండ: మండలంలోని పందిమడుగు, చీమన్‌పల్లి గ్రామాలలో బుధవారం పశువులకు థైలేరియా టీకాలను పశు వైద్యుడు బాబురావు వేశారు. పశువైద్య సహాయకులు చంద్రశేఖర్, శ్రీనివాస్, సతీష్ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

సిరికొండ: మండలంలోని రావుట్ల జెడ్పీహెచ్‌ఎస్ విద్యార్థిని రాజేశ్వరి రాష్ట్రస్థాయి సైన్స్ ప్రతిభా పోటీలకు ఎంపికైనట్లు హెచ్‌ఎం శ్రీనివాస్ బుధవారం తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థినితోపాటు గైడ్ టీచర్ శ్యామల, ఫిజికల్ సైన్స్ టీచర్ దేవేందర్‌ను ఆయన అభినందించారు.

నియామకం

నిజామాబాద్‌నాగారం: న్యూఢిల్లీలో నిర్వహిస్తున్న జూనియర్ ఆసియా ట్రాక్, పారట్రాక్ సైక్లింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలకు తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, జిల్లా కార్యదర్శి భూలోకం విజయకాంత్‌రావు సైక్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆఫీషియల్‌గా నియమితులయ్యారు. ఈ మేరకు సైక్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా సెక్రటరీ జనరల్ మనిందర్‌పాల్‌సింగ్ ఉత్తర్వులు జారీ చేశారు.

విద్యార్థికి ఆర్థిక చేయూత



నిజామాబాద్‌రూరల్/ఖలీల్‌వాడి: రూరల్ మండలం మల్లారం గ్రామ శివారులోని మేఘన డెంటల్ కళాశాలలో చదువుతున్న విద్యార్థిని నమితకు బుధవారం నిజామాబాద్ ఎగ్జిబిషన్ సొసైటీ ఉపాధ్యక్షుడు నర్సింలు, కార్యవర్గ సిబ్బంది భక్తవత్సలం, లక్కంరెడ్డి, బంటురాజేశ్వర్ రూ.30వేల ఆర్థిక సహాయం అందించారు. విద్యార్థిని ఉన్నత చదువులకు ఆర్థిక ఇబ్బందులు ఉండటంతో సాయంచేసినట్లు వారు తెలిపారు.

చిన్నారులకు వాటర్ బాటిల్స్ అందజేత

డిచ్‌పల్లి: మండల కేంద్రంలోని మానవతసదన్ చిన్నారులకు బుధవారం నిజామాబాద్‌కు చెందిన శ్రీరామ స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో స్టీల్ వాటర్ బాటిల్స్ అందజేశారు. దాత శైలజ, సంస్థ ప్రతినిధులు శ్రీనివాస్, రామ్మోహన్, శేఖర్, నగేష్, సతీష్, బాలకృష్ణ, కేర్‌టేకర్ రమేష్ పాల్గొన్నారు.

వక్ఫ్‌బోర్డు చైర్మన్‌కు సన్మానం



ఖలీల్‌వాడి: హైదరాబాద్‌లోని మైనారిటీ కార్యాలయంలో బుధవారం వక్ఫ్‌బోర్డు చైర్మన్ అజ్మతుల్లాను జిల్లా కాంగ్రెస్ నాయకులు సన్మానించారు. నాయకులు తాహెర్‌బిన్ హందాన్, గంగారెడ్డి, షకీల్ హైమద్, ముబీద్ హందాన్ ఉన్నారు.

కొనసాగుతున్న గృహజ్యోతి సర్వే

నిజామాబాద్‌నాగారం: నగరంలో గృహజ్యోతి అనుసంధాన కార్యక్రమం పక్కగా కొనసాగుతోంది. విద్యుత్‌శాఖ ఏడీఈలు చంద్రశేఖర్, తోట రాజశేఖర్, వీరేశంల ఆధ్వర్యంలో సిబ్బంది ఇంటింటికి తిరుగుతూ సర్వే చేస్తున్నారు. ఏఈలు నాగేష్, సుమిత, శ్రీనివాస్, నాగశార్వణీ, శ్రీవిద్య ఉన్నారు.